# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టరు

**కర్నూలు, మార్చి 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కర్నూలు నగర సమీపంలోని జగన్నాథ గట్టుపై ఈనెల 14వ తేదిన జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్న సందర్భంగా మంగళవారం ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు హెలిప్యాడ్‌ను సభస్థలి వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టరు జి సృజన, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని కలెక్టరు అదేశించారు. హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రిని కలువడానికి వచ్చే ప్రముఖులకు టెంట్, వెహికల్ పార్కింగ్ తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను అదేశించారు. వేదిక ఎదురుగా దాదాపు 100 మందికి పైగా కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు.గ్రీన్ రూం ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి సెక్యూరిటి అధికారుల సూచన మేరకు ప్రాంగణం మొత్తం ఔటర్ బారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను అదేశించారు. సభ ప్రాంగణంలో, హెలిప్యాడ్ ప్రాంగణంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈపర్యటనలో జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ ప్రాజెక్టు డైరెక్టరు జయరాంరెడ్డి, సిఎం సెక్యూరిటి అధికారి విశ్వనాథం, అడిషనల్ ఎస్పీ గుమ్మడి నాగబాబు, డిఎంహెచ్ఓ రామగిడ్డయ్య, డిఎస్పీ విజయశేఖర్, ఆర్డీఓ శేషిరెడ్డి, కల్లూరు తహాశీల్దార్ మునివేలు, విద్యుత్‌శాఖ డిఈ సుబ్బన్న, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# కొలిమిగుండ్ల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## - రూ.10.40కోట్లు తాగునీటి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని

**కొలిమిగుండ్ల,మార్చి12,ప్రభాతవార్త: మండల కేంద్రమైన కొలిమిగుండ్లతోపాటు కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నట్లు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం అవుకు రిజర్వాయర్ నుండి 9 గ్రామాలకు తాగునీటి సరఫరా నిమిత్తం నూతనంగా ఏర్పాటుచేసిన సీడబ్ల్యూ స్కీమ్ పథకాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,ఉమ్మడి జిల్లాల పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు ప్రారంభించారు.**



మూడవ విడతగా కొలిమిగుండ్ల మండలంలోని ఇటిక్యాల, తిమ్మనాయునిపేట, చింతలాయిపల్లె, అంకిరెడ్డిపల్లె,బందార్లపల్లె,కనకాద్రిపల్లె తదితర 9గ్రామాల తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ.10.40కోట్లు నిధులతో ఏర్పాటుచేసిన గ్రౌండ్ లెవల్ సంప్‌హౌస్‌ను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు.ఇప్పటికే మొదటి,రెండు విడతల్లో సుమారు రూ.30కోట్ల నిధులతో అవుకు రిజర్వాయర్ నుండి కొలిమిగుండ్ల మండలానికి అవుకు మండలానికి సంబంధించిన గ్రామాలకు తాగునీటి సరఫరా కొనసాగుతుందని పేర్కొన్నారు.వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఆ శాఖ అధికారులు గట్టి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సూచించారు. ఇప్పటికే తాగునీటి సమస్య పరిష్కారం నిమిత్తం పలు గ్రామాలల్లో ఓవర్‌హెడ్ ట్యాంకులు,నూతన పైప్‌లైన్లు ఏర్పాటు చేశామని మరిన్ని గ్రామాలకు మంజూరైన తాగునీటి పథకానికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పేరం సత్యనారాయణరెడ్డి,లాయర్ మహేశ్వరరెడ్డి,నందిపాడు సర్పంచ్ గురివిరెడ్డి,వైసీపీ యువనాయకులు పేరం నందకిషోర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు,స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయండి -** ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి : ఈనెల 14వ తేదిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బనగానపల్లె పర్యటనకు వస్తున్న నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు,వైసీపీ అభిమానులు సీఎం పర్యటనను విజయవంతం చేయాలని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులతో ముఖ్యమంత్రి పర్యటన పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ప్రతి గ్రామం నుండి వందలాది మంది కార్యకర్తలు తరలివచ్చి ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ రాఘవరాయుల బంగారు

# పాదుకలకు పట్టాభిషేకం



**మంత్రాలయం,మార్చి 12,ప్రభాతవార్త:**ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో గురువైభవోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.రెండవరోజు ఈ ఉత్సవాల్లో భాగంగా శ్రీ రాఘవేంద్రస్వామి బంగారు పాదుకల పట్టాభిషేకం చేశారు.బంగారు పాదుకలను సువర్ణ సింహాసనంపై ఉంచి పుష్పాభిషేకం, కనకాభిషేకం, రత్నాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా పీఠాధిపతి శ్రీ క్రోధినామ సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు.పంచాంగాన్ని భక్తులకు ఉచితంగా అందజేశారు.అనంతరం శ్రీమఠంప్రాకారంలో ప్రాత:కాల రథోత్సవాలు అశేష భక్తులమధ్య నిర్వహించారు.బంగారు పాదుకలను సువర్ణ రథంపై ఉంచి ఊరేగించారు.ఈ కార్యక్రమంలో ఏపినుండే కాక తెలంగాణ,కర్ణాటక,మహారాష్ట్ర,తమిళనాడు తదితర రాష్ట్రాలనుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో పండితకేసరి,రాష్ట్రపతి అవార్డు గ్రహీత రాజా ఎస్ గిరియాచార్,ఏఏఓ మాధవశెట్టి,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాస్‌రావు,వెంకటేష్‌జోషి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,పిఆర్‌ఓ వ్యాసరాజాచారి,ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సాహితీ లోకంలో ఆంధ్ర ఆణిముత్యం

# 'మొల్ల'..

:-విశ్వవ్యాప్తం ఆమె కీర్తి పతాకం..
:-తెలుగు రామాయణం..మొల్లమాంబతో పరిమళం..
:-రాయలసీమకే కీర్తి మకుటం మొల్లమాంబ..
:-నేడు తెలుగు కవియిత్రి మొల్ల జయంతి..




**"కవితల్లిన తొలి తెలుగు విదూషమణి.. రామాయణ కావ్య రచనా రసధుని""మహిళా లోకం గర్వించదగిన వ్యక్తి ఆమె.. సాహితీ లోకంలో ఆంధ్ర ఖ్యాతిని మరింత ఉన్నతీకరించిన ఆణిముత్యం ఆమె.. మహిళా లోకానికి మార్గదర్శి ఆమె.. తెలుగు ప్రజలు, ముఖ్యంగా రాయలసీమ వాసులు గర్వంగా చెప్పుకోదగిన సాహితీ సామ్రాజ్ఞి మొల్లమాంబ.. విశ్వ వ్యాప్తం ఆమె కీర్తి పతాకం.. తొలి తెలుగు రామాయణ రచయిత్రిగా విశేషమైన కీర్తి ప్రతిష్టలు సాధించిన తెలుగు ఆడబిడ్డ మొల్లమాంబ.. మొల్ల అంటే మల్లెపూవు.. కవియిత్రి మొల్లనూ, ఆమె రామాయణాన్ని తలచుకోగానే మనుసుకు ఒక కమ్మని పూతేని సోకిన ట్లుంటుంది.. ఆమె తన భక్తిని, కవితా శక్తిని కలబోసి క్షుణ్ణంగా ఓ మనోహరమైన రామాయణాన్ని తెలుగు భాషకు దయ చేసింది.. 16వ శతాబ్దం ప్రారంభంలో జీవించిన మొల్ల పెద్ద నాది రాయల కాలపు ప్రబంధ కవుల కన్నా కొంచెం పూర్వపు కవయిత్రి అని చెపుతారు.. మార్చి 13వ తేదిన ఆమె జయంతి...**

**కోసిగి, మార్చి 12, ప్రభాతవార్త :**

ఈ తెలుగు బిడ్డకు అక్షర కుసుమాంజలి ఘటిద్దాం"..

చరిత్ర పరిశోధకుల సమాచారం మేరకు మొల్లమాంబ రాయలసీమలోని కడప జిల్లా బద్వేలు వద్ద గల గోపవరం గ్రామంలో జన్మించారు.. శాలివాహన (కుమ్మర) మట్టి కుండలు తయారు చేసేవారి కులంలో పుట్టి సంఘం కట్టుబాట్లు పేరిట ఎంతో వివక్షను ఎదుర్కొన్న ఆమె తన రామాయణ కావ్యంతో నాటి మహాపండితులు, విమర్శకుల నుంచి కూడా ప్రశంసలందుకున్నారు.. సాహితీ లోకంలో విశిష్ట స్థానం పొందారు.. వాల్మీకి మహర్షి సంస్కృతంలో 24 వేల శ్లోకాలతో రచించిన రామాయణాన్ని తేట తెలుగులో మొల్లమాంబ కేవలం 871 పద్య, గద్యాలతో రచించి తన రచనా ప్రతిభను ప్రపంచానికి చాటారు.. అంతేకాదు మూల కావ్యంలో భావ్యం చెడకుండా కొన్ని మార్పులు చేసారు.. కైకేయి పాత్రను మిగతా కవుల్లా అసూయ ద్వేషాలకు ప్రతీకగా గాక విజ్ఞత, సమయస్ఫూర్తికి నిదర్శనంగా చూపి స్త్రీ ఔనత్యాన్ని చాటారు మొల్ల..

**మొల్లపై బురద చల్లే ప్రయత్నం:-**అగ్రకులాల ఆధిపత్యం సాగుతున్న ఆ రోజుల్లో ఒక మహిళ, అందులో వెనుకబడిన తరగతికి చెందిన వ్యక్తి అందరినీ ఆకట్టుకునేలా తొలిసారిగా తెలుగులో రామాయణం రాసి ఖ్యాతి పొందడాన్ని అగ్రవర్ణ పురుష పుంగవులు జీర్ణించుకోలేక పోయారు.. రచనలో తప్పులు చూపే స్థాయి తమకు లేదని అర్థమై చివరికి ఆమె జీవితంపై అనైతిక దాడికి దిగారు. ఇందులో భాగంగా మొల్లమాంబ విధవరాలనీ, దేవదాసి అని, ఆమెకు చదువు లేదనీ, రామాయణం రాసింది ఆమె కాదనే వాదానికి దిగారు.. కానీ ఆమె తనను తాను దైవాంకితం చేసుకుని, నాడున్న శివకేశవ విబేధాన్ని రూపుమాపేందుకు తన గ్రామంలోని శ్రీకంఠమల్లేశ్వరుని కృపతో రామాయణం రాసినట్లు చూపించారు..

**ఆమె రాసింది ఒక రచనేనా:-**మొల్లమాంబ కేవలం రామాయణం మాత్రమే రాసినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి.. ఇటీవల ఎంత ప్రయత్నించినా ఆమె రాసిందని చెప్పే మరో రచన ఏదీ కనిపించడం లేదని పరిశోధకులు సైతం స్పష్టం చేసారు.. ఆమె రచనలు గురించి విలువైన సమాచారం తెలిపే పరిశోదనలు జరిగి ఉండవచ్చని, కానీ ఆర్థిక కారణాల వల్ల అవి పుస్తకాలుగా బయటికి వచ్చి ఉండకపోవచ్చని, అలాంటి రచనలను సాహిత్య లోకానికి పరిచయం చేసేందుకు నేటి తరం కవి, పండితులు కృషి చేయాలని సూచిస్తున్నారు.

మొల్ల సాహిత్య పీఠం పేరిట కడప జిల్లాలో రిటైర్డు తెలుగు పండితులు జి.హనుమంతరావు కడపతో పాటు బద్వేలు గోపవరంలో మొల్ల విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ఆమె జయంతిని నిర్వహిస్తున్నట్లు మొల్ల సాహితీ సంస్థ నిర్వహకులు తెలుపుతున్నారు.. అంతేకాక మొల్ల జీవితంపై ఎన్నో వ్యాసాలు రాసి, వీడియోలు సైతం తయారు చేసారు.. పదేళ్ల క్రితం మొల్ల జయంతిని ప్రభుత్వమే నిర్వహించేలా కృషి చేసారు.. అందుకే ప్రతి సంవత్సరం మొల్లమాంబ జయంతిని రాష్ట్ర ప్రభుత్వమే ఘనంగా నిర్వహించాలని మొల్ల అభిమానులు, రచయితలు కోరుతున్నారు..

తెలుగు భాష ఉన్నంత వరకూ మొల్ల, ఆమె లిఖించిన రామాయణం చిరంజీవులుగా ఉంటాయి..

## శ్రీశైల మల్లన్న హుండి ఆదాయం

# రూ.5.16 కోట్లు

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి12,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో మంగళవారంనాడు జరిగిన మల్లన్న హుండి లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.5,16,84,417/-రూపాయల నగదు రాబడిగా లభించింది.కాగా ఆలయ హుండీల ఆదాయాన్ని భక్తులు గత 13రోజులలో సమర్పించడం జరిగింది.ఇందులో ఆలయ హుండిలో ద్వారా రూ.5,08,66,006/-లు మరియు అన్నప్రసాద వితరణ హుండి ద్వారా 8,18,411/-లు మొత్తరం రూ.5,16,84,417/-లు లబించాయి.అదే విధంగా ఈ హుండిలో 122గ్రాముల 400 మిల్లిగ్రాముల బంగారు,5 కేజిల 900గ్రాముల వెండి లబించాయి. అదే విధంగా 240-యుఎస్‌ఏ డాలర్లు,యూఏఈ దిరహమ్స్ 20,-ఆస్ట్రేలియా డాలర్లు30-సింగపూర్ డాలర్లు 25,మలేషియా రింగిట్స్ 02,మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండిల లెక్కింపులో లబించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చెపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈఓ డి.పెద్దిరాజు,డిఈఓ ఆర్.రమణమ్మ, అన్ని విభాగాల అదికారులు,సిబ్బంది మరియు శివసేవకులు పాల్గోన్నారు.



# ముఖ్యమంత్రి సభను విజయవంతము చేయండి - కలెక్టరు

**నంద్యాల,మార్చి 12,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సభను విజయవంతము చేయాలని జిల్లా కలెక్టరు కెశ్రీనివాసులకు అదికారలకు అదేశాలు జారీ చేశారు. ఈనెల 14వ తేదిన జిల్లాలోనపి బనగానపల్లె పట్టణమునకు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌నరెడ్డి వస్తున్నారు. అందులో బాగంగా బనగానపల్లె పట్టణంలో 100పడకల అసుపత్రి సియం ప్రారంబించనున్నారు. ఈ ఏర్పాట్లు సజావుగా సాగడానికి మంగలవారము కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టరు అదికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసమీక్షలో జేసి రాహుల్‌కుమారరెడ్డి డిఅర్‌ఓ పద్మజ, అన్ని శాఖల అదికారులు పాల్గొనా న్నరు. ఈసందరభ్రముగా వారికి ఉద్దేశించి కలెక్టరు మాట్లాడుతూ 14వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి బనగానపల్లెలోమల పర్యటటిస్తున్నారని దానికి మనమందరము కలిసి విజయవంతము చేయాలన్నారు. ఎవరికి అప్పగించిన పనులను వారు పకడ్బందీగా చేపట్టాలని సంబందిత అదాకారును అదేశించారు.హెలిప్యాడ్ నుండి సభావేదిక వరకు పారిశుద్యం పనులు ముమ్మరంగా చేపట్టడంతో పాటు దారికి అడ్డంగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని డిపిఓ, బేతంచెర్ల మన్సుపల్ కమీషనరును అదేశించారు.హెడిప్యాడ్ ల్యాడ్ అయ్యే ప్రదేశంలో ప్రోటోకాల్ ప్రకారము అన్ని



ఏర్పాట్లు పూర్తి చేసి దుమ్ము లేయకుండా వాటరింగ్ పెద్దఎత్తున చేయాలని అర్‌అండ్‌బి అగ్నిమాపక అదికారులకు అదేశించారు.విద్యుత్ అంతరాయము లేకుండా నిరంతరాయంగా విద్యుత సరఫరా చేయడముతో పాటు జనరేటర్లను సిద్దంగా ఉంచుకోవాలని ఎపిఎస్పిడిసియల్ అదికారులను అదేశించారు. హెడిప్యాడ్ మీటింగ్ సమీపాల్లో ఏర్పాటు చేసిన సేఫ్ రూముల్లో అత్యవసర మందులతో పాటు నిఫుణులైన డాక్టర్లు సిద్దంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాదికారులకు సూచి ంచారు. గ్రీన్ రూమ్ సబా వేదిక విజిటర్స్ ప్రాంతాల్లో ఏర్పాట్లుచేసిన అమార పదార్థాలల్లో కల్తీ లేకుండా జాగ్రత్తగా చెక్ చేయాలని పుడ్ సేఫ్టీ అదికారులను కలెక్టరు అదేశించారు. సబా వేదిక ప్రాంతములో ప్రాపర్‌గా త్రాగునీటి వసతి మొబైల్ టాయిలెట్లు ఏర్నాట్లు చేయాలని అర్‌డబ్యుయస్ అదికారులకు అదేశించారు. సియం పర్యటించే ప్రదేశాల్లో పూలు, అరటి తోరణాలతో అందరముగా అలంకరించాలని ఉద్యాన శాఖ, పశుసంవర్ధక శాఖ అదికారులను అదేశించారు. ప్రోటోకాల్ ప్రకారము అదికారులకు అప్పగించిన పనులు బాద్యతాయుతంగా చేపట్టి ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని కోరారు.

# నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు సిద్దంగా ఉండండి



**నంద్యాల టౌన్, మార్చి 12, ప్రభాతవార్త:** జగన్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు సిద్దంగా ఉండాలని గౌరు దంపతులు పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని దేవి ఫంక్షన్‌హాల్‌లో ఉద్యోగం మన హక్కు అనే నినాదంతో రాయలసీమ గర్జన కార్యక్రమం భారీ ఎత్తున నిరుద్యోగులతో, విద్యార్థులతో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాణ్యం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గౌరు చరితారెడ్డి, నందికోట్కూరు టిడిపి ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌లు పాల్గొన్నారు. సమావేశంలో యువతకు జాబ్ క్యాలెండర్ ఇవ్వక ఈనాలుగున్నర సంవత్సరాల్లో సిఎం జనగ్‌మోహన్‌రెడ్డి మోసం చేశారని వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసి చైర్మన్ శ్రీరాములు, విద్యార్థి విభాగం నాయకులు అయ్యస్వామి, నాగరాజు, కోనేటి వెంకటేశ్వర్లు, ఎద్దుపెంట అంజీ, నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కే పార్వతమ్మ, టిడిపి నాయకులు పుసులూరు ప్రభాకర్‌రెడ్డి, గుట్టపాడు సర్పంచ్ మోహన్‌రెడ్డి, పాలకోలను సుధాకర్‌రెడ్డి, తెలుగుయువత రాష్ట్రప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, జవ్వాజి, గంగాధర్ గౌడ్, నాగముని, మైనార్టీ నాయకులు మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధి వైసిపితోనే సాధ్యం.. : ఎమ్మెల్యే



**తుగ్గలి,మార్చి 12,ప్రభాతవార్త :** గ్రామాల్లో మహిళల ఆర్థిక అభివృద్ధి సాధించాలంటే అది వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వైఎస్సార్ వెలుగు క్రాంతి పథకం ఏపిఎం రాధాకృష్ణ ఆధ్వర్యంలో నాల్గవ విడత వైఎస్సార్ చేయూత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానిక సర్పంచ్ గౌరవ సలహాదారుడు సుధాకర్‌రెడ్డి, చాణిక్య విద్యాకమిటీ చైర్మన్ నాగరాజు,చంద్రశేఖర్‌రెడ్డి,మధు యాదవ్‌లు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళల సంక్షేమం కోసం పాదయాత్రలో ఇచ్చిన అనేక సంక్షేమ పథకాలను ఇచ్చిన మాట ప్రకారం తు.చ తప్పకుండ నెరవేర్చారన్నారు. మండలంలో 3.861మంది మహిళలకు వైఎస్సార్ చేయూత నాలుగోవిడత కార్యక్రమం ద్వారా రూ.7కోట్ల24లక్షలు లబ్దిదారులకు అందించడం జరిగిందన్నారు. జగనన్న అందిస్తున్న వైఎస్సార్ చేయూత ద్వారా ప్రతి ఒక మహిళ ఆర్థికంగా ఎదగాలని కోరారు. రాష్ట్రంలో ఇలానే పేదవాడికి మరిన్ని సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న రోజుల్లో మరోసారి సిఎంగా జగనన్నకు,ఎమెమ్మెల్యే శ్రీదేవమ్మకు అండగా నిలవాలని కోరారు. అనంతరం మహిళలకు వైఎస్సార్ చేయూత మెగా చెక్కును ఎమ్మెల్యే అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్,పగటిరాయి జగన్నాథ్‌రెడ్డి,మారెళ్ల సింగిల్‌విండో అధ్యక్షుడు అట్ల గోపాల్‌రెడ్డి,రాంపల్లి నాగభూషణంరెడ్డి,తుగ్గలి మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి,మైనార్టీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ టిఎండి హుస్సేన్ తదితరులున్నారు.

## మాచాని సోమప్ప

# అడుగుజాడలో నడుద్దాం

## వైకాపా సమన్వయ కర్త బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు.మార్చి12 ప్రభాతవార్త:** చేనేత బాంధవ్వుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక వీవర్స్ కాలిని మైదానంలో భారి సభలో ముఖ్యఅతిథులుగా ఎమ్మిగనూరు వైకాపా సమన్వయ కర్త బుట్టా రేణుక పాల్గొన్నారు. ఈసందర్భంగా సమన్వ కర్త బుట్టా రేణుక మాట్లాడుతూ ఎమ్మిగనూరు నిమోజనకర్గంలో చేనేతల జీవన ప్రమాణాలు ను పెంచడానకి ఆనాడు పద్మ శ్రీ మాచాని సోమప్ప కృషి చేశారని వారి ఆశాయాలు వారి అడుగుజాడలో ప్రతిఒక్కరు నడుద్దాంన్నారు. ముఖ్యంగా బిసిలకు ఆవకాశాలను కల్పించాలని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించిన ఎమ్మిగనూరు బిసి అవకాశాని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకోని వచ్చిన అవకాశాంతో మన దగ్గర ఉన్న పెండింగ్ సమస్యలను ప్రతి ఒక్కటి మనము దక్కించుకోని నిరుద్యోగ సమస్య లేకుండా చేసుకోందామున్నారు. అదేవిధంగా నేతన్ననేస్తం ద్వారా ఆర్థిక సాయం చేసున్నారని మన ప్రభుత్వంలో బిసిలను చట్ట సభలకు వెళ్లివిధంగా సిఎం చేశారని ముఖ్యంగా మన సమస్యలును అసెంబ్లీలో వినిపించుకోవాలంటే నాకు వచ్చిన ఈఅవకాశాని మీరు ఓటు రూపంలో నన్ను పింపితే అక్కడ నా గోంతును వినిపించి మన సమస్యలు పరిష్కరించుకోవచ్చున్నారు. ముందుగా నాకు కర్నూలు ఎంపి అభ్యర్థిగా బిసికు ఇచ్చారు, ఇప్పుడు నియోజికవర్గనికి ఎమ్మెల్యే అభ్యర్థిగా సిఎం అవకాశాం ఇవ్వడం ఎంతో గౌరవంగా చెపుకోవచ్చుని బిసి పార్టీగా వైసీపి పార్టీ తప్ప మరోక్క పార్టీలేదని కావున్న వైసీపి పార్టీని గెలిపించి రాష్ట్రనికి మన చేనేత గడ్డను సిఎంకు బహుమతిగా ఇద్దమన్నారు. ఈకార్యక్రమంలో వైకాపా నాయకులు బుట్టా నీలకంఠ, యువనాయకులు ప్రతుల్ , కుర్ని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నక్కలమిట్ట శ్రీనివాసులు,మునిసిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ నజీర్‌అహ్మద్, కౌన్సిలర్లు, చేనేత నాయకులు భారిగా తరలివచ్చిన చేనేత సోదరులు, మహిళలు,తదితరులు పాల్గోన్నారు.



## సామాజిక సేవకులు ఆర్యవైశ్యులు

**కర్నూలు విద్య, మార్చి 12, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్యులు ఆర్థికంగా, ఆత్మాభిమానంగా ఎదగడం ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వల్లే నని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ తెలిపారు. మంగళవారం కర్నూలు వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర సెక్రెటరీ నగరూరు శ్రీనివాసులు శాలువ కప్పి పూలమాల బోకే అందించిన అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు. ఆర్యవైశ్యుల ఆత్మాభిమానం దెబ్బతిస్తున్న వందేళ్ళ చరిత్ర కలిగిన చింతామణి నాటకాన్ని నిషేధించిన ఘనత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. వైసీపీ హయాంలోనే ఆర్థికంగా, ఆత్మాభిమానంగా ఆర్యవైశ్యులున్నారని ఒక్క గడుసున్న నేత జగన్‌మోహన్‌రెడ్డి వల్లే సాధ్యమయిందన్నారు. ఒకవైపు బిసి నేస్తంతో ఆర్యవైశ్యులను ఆదుకుంటూ ఆర్యవైశ్యకార్పొరేషన్ చైర్మన్ ఇచ్చిన ఘనత ఏపీ సిఎందే అన్నారు. ఈకార్యక్రమంలో కర్నూలు నియోజకవర్గ ఇంచార్జీ ఇంతియాజ్, వైసీపీ ఉమ్మడి జిల్లా వాణిజ్య విభాగం ఇంచార్జీ బల్లాని వెంకట సత్యనారాయణ, వైసీపీ నగర అధ్యక్షురాలు నారాయణమ్మ, రైల్వే ప్రసాద్ పాల్గొన్నారు.

## దేవనగర్‌లో బిఎస్‌ఎఫ్ ఫ్లాగ్‌మార్చ్

**నంద్యాల క్రైం, మార్చి 12, ప్రభాతవార్త:** దేవనగర్‌లోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను మంగళవారం బిఎస్‌ఎఫ్ అధికారులతో కలిసి త్రీటౌన్ నరసింహులు పరిశీలించారు. అనంతరం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించి రౌడీషిటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, డిఎస్పీ అదేశాల మేరకు నంద్యాల టౌన్ డిఎస్పీ రవీంధ్రనాథ్‌రెడ్డి సూచనలతో త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దేవనగర్, విసి కాలనీ, పార్కురోడ్, నాగలకట్ట, బిసి హాస్టల్, చైతన్యస్కూల్ మొదలగు ప్రాంతాల్లో బిఎస్‌ఎఫ్ సాయుధ బలగాలతో పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. ఎటువంటి అల్లర్లు జరగకుండా ప్రశాంతవాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా శాంతిభద్రతలను కాపాడడానికి పోలీసులు ముందుండాలని తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటుహక్కును స్వేచ్ఛాగా వినియోగించుకునేందుకు ప్రజలకు భరోసా కల్పిలించేందుకు కవాత్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

## ముందు జాగ్రత్త చర్యలతో గ్లోకోమా వ్యాధి నివారణ



**ఆళ్లగడ్డ, మార్చి 12, ప్రభాతవార్త:** కంటి దృష్టిని నిశబ్ధంగా క్షిణింపచేస్తూ క్రమంగా అంధత్వం కలిగించే వ్యాధినే గ్లోకోమా అంటారని ముందుగా చర్యలతో గ్లోకోమా వ్యాధిని నివారించవచ్చుని జిల్లా అంధ్వంత నివారణ సంఘం కంటి వైద్యాధికారి డా.జి.కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం శిరివెళ్ల ఉర్దు బాలుర పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యఖాధికారి డా.వెంకటరమణ అదేశాల మేరకు ప్రపంచ గ్లోకోమా వారోత్సవాల సందర్భంగా డా.దివ్య అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్లోకోమా వ్యాధి నివారణ వారోత్సవాలు మార్చి 10 నుంచి 16వ తేది వరకు జిల్లా అంధత్వం నివారణ సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి శుక్లాల తరువాత అత్యంత ప్రమాదకరమైన అంధత్వం కలిగించే కండటి గ్లోకోమా కంటిలో ఇంట్రాక్యూలర్ ప్రెషర్ అనగా నీటి వత్తిడి పెరడం వల్ల కంటిలో నరాలు నలిగి దెబ్బతిని క్రమంగా అంధత్వం కలిగించే వ్యాధిని గ్లోకోమా లేదా నీటికాసులు అంటారన్నారు. గ్లోకోమా వ్యాధి దాదాపు 40 సంవత్సరాలు పైబడిన వారికి వస్తుందని దృష్టిలోపం ఏర్పడిన వెంటనే కంటి వైద్యచికిత్సలు చేయించుకొని గ్లోకోమా వ్యాధి రాకుండా నివారించాలన్నారు. కంటిలో నీటి వత్తిడిని కంటి మందుల ద్వారా, శస్త్రచికిత్సల ద్వారా గ్లోకోమా వ్యాధి రాకుండా నివారించవచ్చుని ఆయన తెలిపారు. అనంతరం శిరివెళ్ళ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు డా.దివ్య, డా.ముఖేష్‌లు మాట్లాడుతూ మంచిపోషక విలువలు కలిగిన పదార్థాలను ఆహారంగా తీసుకొని కంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చన్నారు. తదుపరి సామాజిక ఆరోగ్య అధికారి రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గ్లోకోమా వ్యాధిరాకుండా కంటి దృష్టిలోపం ఏర్పడిన వెంటనే కంటి వైద్యపరీక్షలు నిర్వహించుకొని సరైన వైద్యపరీక్షలు చేయించుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం నిర్వహించిన జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరంలో ముగ్గురు స్పెషలిస్టు డాక్టర్లు, కంటి వైద్యాధికారి పాల్గొని సేవలు అందించారు. ఈకార్యక్రమంలో జడ్పీ వైస్ ప్రసిడెంట్ ఇంతియాజ్, పంచాయితీ సెక్రెటరీ శ్రీకాంత్, ఆరిఫ్, సచివాలయ సిబ్బంది, ఆరోగ్యసిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తులను రాజ్యాంగ వ్యవస్థలను దూషించే పదజాలాన్ని సోషల్ మీడియాలో పెడితే చర్యలు తప్పవు

**బేతంచెర్ల, మార్చి 12, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వ్యక్తులను గానీ, రాజ్యాంగ వ్యవస్థలను గానీ అసభ్యపదజాలంతో దూషించడం, రెచ్చగొట్టె విధంగా పోస్టర్లను పెట్టడం చేస్తే వారిపై పోలీస్‌శాఖ చర్యలు తప్పవని సిఐ ప్రియతంరెడ్డి, ఎస్ఐ శివశంకర్ నాయక్‌లు మంగళవారం హెచ్చరించారు. పోలీస్‌శాఖ ఉన్నతాధికారుల అదేశాల మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వైఎస్సారసీపీ, టిడిపి మరియు సిపిఐ పార్టీల సోషల్ మీడియా ప్రతినిధులకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఏ రాజకీయ పార్టీ అయినా వారు వారి పార్టీలు చేసిన పనులను వారి నాయకులను గౌరవించుకునే విధంగా సోషల్ మీడియాలో పెట్టుకోవడం సరైందన్నారు. ఇతర రాజకీయ పార్టీలను దూషించడం కానీ, వ్యక్తిగత దూషణలు చేయడం కానీ రాజ్యాంగ వ్యవస్థల పట్ల అసభ్యపదజాలాన్ని ఫెస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ ఇతర సోషల్ మీడియాల్లో పెట్టినట్లయితే పోలీస్‌శాఖ పరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ప్రతిరాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిబంధనల మేరకే సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని హితువు పలికారు.

## తెదేపా గెలుపుతోనే రాక్షస పాలన నుండి విముక్తి



**నంద్యాల, 12 మార్చి, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపుతోనే రాక్షస పాలన నుండి విముక్తి లభిస్తుందని నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండీ.ఫరూక్ పిలుపునిచ్చారు. మంగళవారం గోస్పాడు మండలంలోని బీవీ.నగర్ గ్రామంలో సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ ఫరూక్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ శంఖారావం కిట్లను పంపిణీ చేస్తూ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిచారు. ఈసందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ టీడీపీ మేనిఫెస్టోలో పొందుపర్చిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నామని ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబును ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరినట్లు తెలిపారు.ఫరూక్ వెంట గోస్పాడు మండల కన్వీనరు తులసీశ్వర్‌రెడ్డితో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయలసీమ హక్కులకై కరపత్రాలు అవిష్కరణ

**కర్నూలు విద్య, మార్చి 12, ప్రభాతవార్త:** కర్నూలు నగరం బిర్లా కాంపౌండ్‌లోని రాయలసీమ విద్యార్థి సమాఖ్య కార్యాలయంలో రాయలసీమ అస్థిత్వం ఆత్మగౌరవం హక్కులపై సదస్సు కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాయలసీమ విద్యార్థి సమైక్య వ్యవస్థాప అధ్యక్షుడు సీమ కృష్ణ మాట్లాడుతూ 2019లో అధికారం చేపట్టిన వైసీపీ రాయలసీమలో 52 స్థానాలకు గాను 49 ఎమ్మెల్యే స్థానాలు గెలిచి రాయలసీమకు అభివృద్ధి చేసింది శూన్యమన్నారు. విభజన చట్టం చేసి గుంతకల్లు రైల్వేజోన్, కడపకు ఉక్కుపరిశ్రమ తీసుకురాలేకపోయారని శ్రీబాగ్ ఒప్పందం పేరుత మూడు రాజధానుల బిల్లు వెనక్కు తీసుకొని రాయలసీమకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. కృష్ణాయాజమాన్య బోర్డు రాయలసీమలో ఏర్పాటు చేయకుండా వైజాగ్‌లో ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. ఈకార్యక్రమంలో ఆర్‌విఎస్ నాయకులు భూషన్, చంద్రనాయక్, వెంకటేష్, గణేష్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వివిధ విభాగాల హెచ్‌ఓడిలతో సమావేశం



**కర్నూలు అర్బన్, మార్చి 12, ప్రభాతవార్త:** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వివిధ విభాగాల హెచ్‌ఓడిస్‌తో సమావేశం నిర్వహించినట్లు అడిషనల్ డిఎంఈ అండ్ సూపరింటెండెంట్ డా.వి.వెంకటరంగారెడ్డి తెలిపారు. ఆసుపత్రిలోని ఆరోగ్యశ్రీ అన్ని విభాగాల టార్గెట్ తక్కువగా ఉన్న ఈ ఎన్‌టి పిడియాట్రిక్, యూరాలజి, మెడికల్ డిపార్టుమెంట్, కార్డియాలజి అయా విభాగాల ఆరోగ్యశ్రీని మరింత ఇంప్రూవ్‌మెంట్ చేయాలని సంబంధిత హెచ్‌ఓడిలకు తెలిపారు. ఆసుపత్రిలోని పలు విభాగాల్లో ఈ హాస్పటల్ ఇంప్లిమెంటేషన్ బాగా చేశారని ఆ విభాగాల హెచ్‌ఓడిలను అభినందించారు. హౌస్ సర్జన్ మరియు పిజిస్ డ్రెస్ కోడ్, ఐడి కార్డు, అటెండెన్స్, డ్యూటి టైమింగ్స్ స్ట్రిక్ట్‌గా అమలు చేయాలని సంబంధిత హెచ్‌ఓడిలను అదేశించారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాల్లో డిశ్చార్జ్ అయిన పేషెంట్లకు అక్కడే మెడిషిన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని హెచ్‌ఓడిలను అదేశించారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ డా.ప్రభాకర్‌రెడ్డి, సిఎస్ఆర్ఎంఓ వెంకటేశ్వర్‌రావు, డిప్యూటి సిఎస్ఆర్ఎంఓ డా.హేమనలిని, ఆర్ఎంఓ వెంకటరమణ పాల్గొన్నారు.

## పెసరవాయిలో భూ హక్కు పత్రాలు పంపిణీ

**గడివేముల, మార్చి12, ప్రభాతవార్త:** మండలంలోని పెసరవాయి గ్రామంలో మంగళవారంనాడు నవరత్నాల్లో భాగంగా జగనన్న పేద ప్రజలకు అందిస్తున్న ఇంటి స్థలం హక్కు పత్రాలను పెసరవాయి గ్రామ వైసీపీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, నంద్యాల జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు శిరుపా శ్రీనివాసరెడ్డి, ఎల్లారెడ్డిల చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని పేద ప్రజలకు అందజేస్తున్న ఇళ్లకు సంబంధించి శాశ్వత హక్కును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారన్నారు. ఇది ఇంటి యజమానులకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శేఖర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైవర్ సుబ్రహ్మణ్యంకు వీల్‌చైర్ అందజేసిన బీసీ రాజారెడ్డి



**బనగానపల్లె రూరల్, మార్చి12, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన డ్రైవర్ సుబ్రహ్మణ్యంకు అవసరమైన వీల్‌ఛైర్‌ను బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఉచితంగా అందజేశారు. ధరూర్ సుబ్రహ్మణ్యం డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవారు. మూడు నెలల క్రితం సుబ్రహ్మణ్యంకు పక్షవాతం రావడంతో ఇంటికే పరిమితమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మూడు రోజుల క్రితం సు బ్రహ్మణ్యం నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు సుబ్రహ్మణ్యం నడవలేని పరిస్థితుల్లో ఉన్నందున ఎక్కడికైనా తీసుకువెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని వీల్‌ఛైర్ ఇప్పిస్తే తమకు చేదోడుగా ఉంటుందని సు బ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు బీసీ రాజారెడ్డిని కోరారు. దీనికి వెంటనే స్పందించిన బీసీ రాజారెడ్డి రెండు రోజుల్లోనే వీల్‌ఛైర్ తెప్పించి స్థానిక బీసీ గురెడ్డి కాంప్లెక్స్ లో గల తన కార్యాలయం వద్ద మంగళవారం సుబ్రహ్మణ్యంకు అందజేశారు. సుబ్రహ్మణ్యం డ్రైవర్ వృత్తిలో ఎంతో నిజాయితీగా నిబద్ధతతో పనిచేస్తూ అందరి మన్ననలను చూరగొన్నారన్నారు. అలాంటి వ్యక్తి పక్షవాతం బారినపడడం చాలా బాధాకరమని బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో సుబ్రహ్మణ్యం కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని బీసీ రాజారెడ్డి వారికి భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ కుటుంబ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, మార్చి12, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామంలో రూ.1,40,16,000తో నూతనంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఒక రైతు బిడ్డగా ఎద్దులబండి మీద ఊరేగింపుగా వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో సైతం ఆంధ్ర రాష్ట్ర ప్రజలను ఆదుకున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అలాంటి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు తట్టుకోలేక తెలుగుదేశం పార్టీ నాయకులు మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు తెలిపారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారం కోసం ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా మహిళలను మోసం చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు అదే మహిళల కోసం ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని మోసపూరిత ప్రకటనలు ఇవ్వడం మీరు గమనించాలన్నారు. నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు ఎవరో తెలుసుకుని వారికి అండగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు లింగాల పెద్దశివారెడ్డి, గాలి హనుమంతరెడ్డి, వంగాల సురేష్ కుమార్‌రెడ్డి, కానాల నాగేశ్వరరెడ్డి, సర్పంచ్ సూర్యనారాయణ, మద్దిలేటి, ఎంపిటిసి మహనందిరెడ్డి, సుబ్బలక్ష్మిరెడ్డి, ఉసేని, జనార్ధన్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పలుకూరు గ్రామానికి రూ.34లక్షల సబ్సిడీ

**బనగానపల్లె, మార్చి12, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలోని రైతుభరోసా కేంద్రంలో ఏర్పాటుచేసిన ఇన్‌పుట్ సబ్సిడీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండం శేషిరెడ్డి, నంద్యాల జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డిలు పాల్గొని రైతులతో కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలుకూరు గ్రామానికి రూ.34లక్షల సబ్సిడీ రావడం పట్ల రైతులు ఎంతో ఆనందంగా ఉన్నారని రైతుల సంక్షేమం గురించి నిరంతరం ఆలోచించే మన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాబోయే ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని నియోజకవర్గం అభివృద్ధి గురించి ఆకాంక్షించే నాయకుడు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఈ సందర్భంగా వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ నారాయణమ్మ, అగ్రికల్చర్ సిబ్బంది ఖాసీం, మోహన్, గ్రామ రైతులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చంటెన్న మృతికి సంతాపం తెలిపిన కాటసాని ఓబుళరెడ్డి

**బనగానపల్లె, మార్చి12, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని పింజరిపేట కాలనీకి చెందిన పోస్టల్ ఏజెంట్ చంటెన్న(62) గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువనేత కాటసాని ఓబుళరెడ్డి చంటెన్న భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కాటసాని ఓబుళరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణ వాసులకు మృతుడు పోస్టల్ ఏజెంట్ చంటెన్న సుపరిచితుడని తెలిపారు. చంటెన్న కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భానుముక్కల సహకార పరపతి సంఘం ఛైర్మన్ నీలి శ్రీనివాసులు, జిల్లా వైసీపీ యువజన విభాగం ఉపాధ్యక్షులు అంబటి రవికుమార్‌రెడ్డి, పక్కీర, కోనేటి దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది కారణంగానే శిశువు మృతి చెందిందని ఆందోళన



**బేతంచెర్ల, మార్చి12, ప్రభాతవార్త:** పట్టణంలోని సంజీవనగర్ కాలనీకి చెందిన షేక్ షబానా అనే గర్భవతి మంగళవారం తెల్లవారుజామున 3 గంటలకు ప్రసవం కోసం స్థానిక శేషారెడ్డి సీహెచ్‌సీ వైద్యశాల నందు చేరింది. అయితే మంగళవారం ఉదయం 9 గంటలకు ఎట్టకేలకు ప్రసవం జరిగినప్పటికి శిశువు మృతి చెందడంతో ఆమె బంధువులు ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి సంబంధిత వివరాల పై ఆరా తీశారు. దీని పై వైద్యురాలు సాగరిక మాట్లాడుతూ షబానా ప్రసవం కోసం వైద్యశాలలో చేరిందని అన్ని రకాలుగా ప్రసవం జరిగేందుకు అనుకూలంగా ఉండడం వల్లే వైద్యశాలలో ఉంచుకుని ప్రసవం చేస్తుండగా సంబంధిత మహిళ శరీరం ప్రసవానికి సహకరించపోవడంతో శిశువుకు ఊపిరాడక ఇబ్బందికి గురైందన్నారు. ఎట్టకేలకు శిశువును బయటకుతీసిన పరిస్థితి విషమంగా ఉండడంతో ఆక్సిజన్ కోసం నంద్యాలలోని ఛైల్డ్ అంబులెన్స్‌కు ఫోన్ చేయడం జరిగిందని అంబులెన్స్ వచ్చేలోగానే శిశువు బంధువులు శిశువును తీసుకుని వెళ్లడంతో ఇబ్బంది జరిగిందని వివరణ ఇచ్చారు. దీంతో ఇరువర్గాలకు పోలీసులు వివరంగా చెప్పడంతో సమస్య సద్దుమణిగింది.

## దూదేకుల చంటెన్న మృతికి బీసీ ఇందిరారెడ్డి సంతాపం

**బనగానపల్లెరూరల్, మార్చి12, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కొండపేటకు చెందిన దూదేకుల చంటెన్న(59) గుండెపోటుకు గురై ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ ఛైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి మంగళవారం వారి నిసానికి చేరుకుని చంటెన్న భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేలకు ఖాసింబాబు, మౌలాలి తదితర టీడీపీ నాయకులు ఉన్నారు.

## ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం



**ఆత్మకూరు మార్చి12, ప్రభాత వార్త:** వైఎస్సార్ సిపి ఆవిర్భావించి 13 సంవత్సరాలు పూర్తి చేసుకుందని వైసిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్ మీర్, మండల అధ్యక్షులు రాజామోహన్‌రెడ్డి, నాయకులు జయకృష్ణలు అన్నారు. మంగళవారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో వైసిపి జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా పట్టణంలోని నంద్యాల టర్నింగ్‌కు వెళ్లి దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పార్టీ ఆవిర్భవించినప్పుడు నుంచి రైతుల పక్షాన, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కౌన్సిలర్లు రాజాగోపాల్, విజయ్‌చౌదరి, సుల్తాన్, సుందరావు, కలిముల్లా, నాగరాజు, జడ్.శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక వ్యాదులపై వెంటనే స్పందించండి

**నంద్యాల, హస్పటల్ 12, ప్రభాతవార్త :** జిల్లాలో ఉన్న పేదలకు సంబంధించి దీర్ఘకాలిక వ్యాదులు ప్రభలినవారిన గుర్తించి వారిక వెంటనే వైద్య సేవలు అందించాలని డియంహెచ్ఓ వెంకటరమణ చెప్పారు. మంగలవారము డియంహెచ్ఓ కార్యాలయంలో జిల్లాలోని ప్రభుత్వం అసుపత్రి సూపరువైజర్లతో డియ:మెచ్ఓ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది పేదలు దీర్ఘకాలిక వ్యాదులతో బాదపడతూ మంచాన పట్టారని అలాంటి వారికి గుర్తించా వారికి ప్రభుత్వం తరుపున వైద్యము అందించాలని కోరారు. అలాంటి వాటిపైన నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని చెప్పారు.

## మంత్రాలయం గ్రామ పంచాయతీలో వేలంపాట

**మంత్రాలయం, మార్చి 12, ప్రభాతవార్త:** మేజర్ గ్రామ పంచాయతీ గ్రామమైన మంత్రాలయంలో మంగళవారం దినసరి మార్కెట్, వారపుసంత వేలంపాట జరిగింది. సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య అధ్యక్షతన ఈ వేలంపాట నిర్వహించారు. గతంలో దినసరి మార్కెట్ రూ.81,000 ఉండగా ప్రస్తుతం రూ.94,000 వేలంపాట జరిగింది. వారపుసంత గతంలో రూ.42,000 ఉండగా నేడు రూ.49,000 పెరిగింది. వీటిని మాణిక్యం నరసయ్య సొంతం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారిణి ప్రభావతి, ఈఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు ఎంపి సీటు కురువలకు కేటాయించాలి

**పెద్దకడుబూరు, మార్చి 12, ప్రభాతవార్త :** జిల్లాలో ఐదు లక్షల ఓటర్లు ఉన్న కురువలకు కర్నూలు ఎంపి సీటును కేటాయించాలని కురువ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కురువల రాజకీయంగా వెనుకబడ్డారని జనాభా ఆధారంగా కురువలకు దక్కాల్సిన ఎమ్మెల్యే, ఎంపి సీట్లు కేటాయించిన పార్టీలకే వచ్చే ఎన్నికల్లో కురువల మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. కర్నూలు ఎంపి సీటును వైసిపి పార్టీ కురువ సంఘం నేత గడ్డం రామకృష్ణకు కేటాయించాలని అలాగే టిడిపి నుండి పంచలింగాల నాగరాజు లేదా బత్తిన లక్ష్మినారాయణలకు కేటాయించాలన్నారు. లేనిపక్షంలో అన్ని స్థానాలలో కురువలను పోటీల్లో నిలుపుతామన్నారు.

## ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**దేవనకొండ, మార్చి 12, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయం నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి విగ్రహానికి పూలమాలలు వేసి జెండావిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త విరుపాక్షి సోదరుడు వెంకటేష్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందించడం జరిగిందన్నారు. మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు, ప్రభాకర్‌రెడ్డి, కప్పట్రాళ్ల దివాకర్‌నాయుడు, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, నిజాల్‌రెడ్డి, రాజారెడ్డి, రామచంద్ర, ఎల్‌కేశీను, ప్రతాప్, సోమశేఖర్‌రెడ్డి, యూసుఫ్‌భాష, రామాంజనేయులు, చంద్రన్న, తిరుమలేష్, మద్దిలేటి, ఉరుకుంద, జనార్ధన్, పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**హొళగుంద, మార్చి 12, ప్రభాతవార్త :** వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం మండల కేంద్రమైన హొళగుందతో పాటు మండలంలోని ఎల్లార్తి, గజ్జహళ్లి, వందవాగిలి, మార్లమడికి, సులువాయి, నెరణికి, హెబ్బటం, ఇంగళదహాల్ తదితర గ్రామాల్లో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. హొళగుందలో వైసిపి నాయకులు ఎంపిపి తనయుడు ఈసా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప, జేసిఎస్ మండల కన్వినర్ మల్లికార్జున, వైస్ ఎంపిపి తనయుడు కెంచప్ప, వైసిపి సీనియర్ నాయకులు హనుమప్ప, మార్లమడికి సర్పంచ్ తనయుడు రమేష్, ఎంపిటిసి శివన్న, చికెన్ మాభాష, జొండే సిద్దయ్య, రామకృష్ణ, నూర్ భాషాలు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు కుట్రలు పన్నుతున్నాయన్నారు. ఎన్ని కుట్రలు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. 2024లో వైసిపి అధికారంలోకి వస్తే రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందుతుందన్నారు. వైసిపి హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. మండలంలో ఇంకా రోడ్లు లేని గ్రామాల్లో కూడా త్వరలోనే రోడ్డు వేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో సర్పంచ్ కురువ చాముండేశ్వరి అధ్యక్షతన యువనేత ఎస్‌కె గిరి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎస్‌కె గిరి దర్గా వద్ద ఉన్న అనాథలు, వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధన కోసం జగనన్న ఐదేళ్ల ప్రతిపక్షంలో ప్రజల కోసం పోరాడి 2019లో 151అసెంబ్లీ, 22ఎంపి స్థానాలు గెలిపించి ముఖ్యమంత్రిని చేశారన్నారు. సిఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నగౌడ్, ఈరన్న, శేషి, రాజశేఖర్, రవి, దర్గన్న తదితరులు పాల్గొన్నారు.

## వాయిదా పడ్డ ఆలూరు పంచాయతీ మార్కెట్ వేలాలు

:- డిఎల్‌పిఓ ప్రకాష్‌నాయుడు

**ఆలూరు, మార్చి 12, ప్రభాతవార్త :** ఆలూరు మేజర్ గ్రామ పంచాయతీ బహిరంగ మార్కెట్ వేలంపాటలు వాయిదా పడినట్లు పత్తికొండ డిఎల్‌పిఓ ప్రకాష్‌నాయుడు తెలిపారు. మంగళవారం ఆలూరు పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ మార్కెట్ వేలంపాటలు వారపు సంత మార్కెట్‌కు రూ.2.50 లక్షలు పలకడంతో పంచాయతీకి ఆదాయం తగ్గుతుందని వాయిదా వేస్తున్నట్లు డిఎల్‌పిఓ పేర్కొన్నారు.

## గాలి వీరభద్రగౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి మాజీ ఇంచార్జ్ వీరభద్రగౌడ్

**హొళగుంద, మార్చి 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని తెదేపా సీనియర్ నాయకుడు గాలి వీరభద్రగౌడ్ తల్లి పంపమ్మ మంగళవారం స్వర్గస్తులు కావడంతో విషయం తెలుసుకున్న ఆలూరు టిడిపి మాజీ ఇంచార్జ్ వీరభద్రగౌడ్, తెదేపా సీనియర్ నాయకులు గోవిందులు పంపమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యం కలిగేలా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వినర్ వీరన్నగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుగ్గలిలో వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తుగ్గలి, మార్చి 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు మాదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, యువ నాయకుడు శేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ జిట్టా నాగేష్‌ల ఆధ్వర్యంలో వైకాపా ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా వారు మాజీ సిఎం దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి కేక్‌కట్‌చేసి 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి మరణించిన అనంతరం ఎన్నో కష్టాలను ఓర్చుకుని వైసిపి పార్టీని స్థాపించారన్నారు. వైసిపి ప్రభుత్వంలో జగనన్న నాయకత్వంలో పనిచేయడం చాలా గర్వంగా ఉందన్నారు. ఎంపిటిసి దేవరాజు, మాజీసర్పంచ్‌లు పురుషోత్తం, దేవరాజు, సచివాలయ కన్వినర్ సత్తప్పతో పాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన రంజాన్ ఉపవాస దీక్షలు

**హొళగుంద, మార్చి 12, ప్రభాతవార్త :** ముస్లింల అతిపవిత్రమైన పండుగ రంజాన్ మాస ఉపవాస దీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ముస్లిం సోదరులు అత్యంత నియమ, నీష్టలతో ఉపవాస దీక్షలు చేపట్టారు. రంజాన్ నెలలో ముస్లిం సోదరసోదరీమణులు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా, జకాత్ దానధర్మాలు చేశారు. మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయత సంస్కృతి వికాసానికి దోహదం చేస్తాయి. పండుగ అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే దాని వెనుక సందేహం దాగి వుంటుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సైతం మానవాళి హితాన్ని భోదిస్తుంది. రంజాన్ మాసంలో రాత్రి వేళలో 8రకాతుల నమాజ్‌లు ప్రారంభమయ్యాయి.

## 14న జిల్లాలో ఉద్యోగ మేళా

**నంద్యాల విద్య, మార్చి 12, ప్రభాతవార్త:** ఈనెల 14 నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఆడిటోరియంలో జాబ్‌మేళా ప్లేస్‌మెంట్ డ్రైవ్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విద్యాసంస్థల చైర్మన్ డా.రామకృష్ణారెడ్డి తెలిపారు. బహుళజాతీయ కంపెనీలైన అల్‌సెట్ టెక్నాలజీ, బెంగుళూరు, చెన్నైకి చెందిన వారు ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారు. బిఎస్సీ, బికాం, బిసిఏ, బిబిఏ, బిటెక్ విద్యార్హత కల వారు ఈ ఇంటర్వ్యూలకు అర్హులు. చెన్నై, బెంగుళూరులో ఉద్యోగాలు లభించిన వారికి రూ.17 వేల జీతంతో పాటు ఇన్సెంటివ్‌లు కూడ ఉంటాయన్నారు. ఇంటర్వ్యూలు మూడు రౌండ్ లలో ఉంటుందన్నారు. గ్రూప్ డిస్కషన్, స్క్రీన్‌టెస్టు, అపరేషన్ రౌండ్ పరీక్షలు ఉంటాయన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ ఉద్యోగమేళాను ఉపయోగించుకొని ఉపాధి అవకాశాలు పొందాలని చైర్మన్ తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే విద్యార్థులు వారి విద్యార్హత పత్రాలు బయోడెటా, అధార్‌కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటో తెచ్చుకోవాలన్నారు. కళాశాల డైరెక్టరు హేమంత్‌రెడ్డి, మేనేజర్ ప్రగతిరెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారులు డా.యువిఎస్ కుమార్, కెఎస్ కుమార్‌లు పాల్గొన్నారు.

## గంజహళ్లి నుంచి తెర్నేకల్‌కు రూ.47 కోట్లతో.. బ్రిడ్జ్ పనులకు భూమిపూజ



**గోనెగండ్ల మార్చి 12 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గంజహళ్లి గ్రామం నుంచి తెర్నేకల్ వెళ్లె మార్గమధ్యంలో హంద్రీ నీవా ఉంది. గంజహళ్లి నుంచి తెర్నేకల్ కు హంద్రీ ద్వారా వెళ్లెందుకు గాను రూ.47కోట్లతో బ్రిడ్జ్ పనులను మంగళవారం ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, ఎమ్మిగనూరు సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ గంజహళ్లి గ్రామం నుంచి తెర్నేకల్ వెళ్లెందుకు మార్గ మధ్యంలో హంద్రీనీవా ఉంది. హంద్రీనీవా ఉండటంతో గంజహళ్లి గ్రామస్తులు బైలుప్పల నుంచి చుట్టు తిరిగి తెర్నేకల్ వెళ్లాల్సి ఉందని అన్నారు. హంద్రీనీవా దాటుతే తెర్నేకల్ వస్తుందని అందుకు బ్రిడ్జి మార్గం అయితే దగ్గర అవుతుందని అందుకు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి బ్రిడ్జిని ఎర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బసిరెడ్డి, బుట్టా నీలకంఠ, సిగింల్‌విడో అధ్యక్షుడు తిరుమలరెడ్డి, సర్పంచ్ రాముడు, మండల యూత్ అధ్యక్షుడు టి.బందెనవాజ్, మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ మన్సూర్, భాస్కర్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలలుగా రేషన్ బియ్యం అందని 6వ వార్డు వాసులు

**- నిలదీసిన కౌన్సిలర్, లబ్ధిదారులు - ఎట్టకేలకు దిగివచ్చిన ఎండియు, డీలర్**



**బేతంచెర్ల, మార్చి12, ప్రభాతవార్త:** పట్టణం లోని 6వ వార్డులో జనవరి, ఫిబ్రవరి నెలలకు సంబంధించి 22 మంది లబ్దిదారులకు రేషన్ బియ్యం అందకపోవడంతో కౌన్సిలర్ ఆదిలక్ష్మి, లబ్దిదారులు మంగళవారం ఎండియును నిలదీశారు. దీంతో డీలర్‌తో, అధికారులతో సంప్రదించిన ఎండియు ఎట్టకేలకు రేషన్ వేసేందుకు దిగివచ్చారు. వివరాల మేరకు నగర పంచాయతీ పరిధిలోని 6వ వార్డు కౌన్సిలర్‌గా టీడీపీకి చెందిన పోలూరు ఆదిలక్ష్మి ప్రాతినిధ్యం వహిస్తుంది. కౌన్సిలర్ చుట్టుపక్కల దాదాపు 22 మంది లబ్దిదారులకు జనవరి, ఫిబ్రవరి నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం పంపిణీ చేయలేదు. మార్చి నెల బియ్యం వేసేందుకు వచ్చిన ఎండియు నంబర్-2ను కౌన్సిలర్ ఆదిలక్ష్మి, లబ్దిదారులు గత రెండు నెలల బియ్యం, రాగులు వేయాల్సిందేనని నిలదీశారు. ఎండియు ఆపరేటర్ సురేంద్ర మాట్లాడుతూ 40వ నంబర్ చౌకదుకాణం నిర్వాహకుడు తనకు 45ప్యాకెట్ల బియ్యం, 22 ప్యాకెట్ల రాగులు సరఫరా చేయలేదని అందువల్లనే అందించలేకపోయామన్నారు. దీని పై ససేమిరా అనడంతో అధికారులు డీలర్‌తో సంప్రదించిన ఎండియు ఎట్టకేలకు జనవరి, ఫిబ్రవరి నెలల బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది. అధికారులను వివరణ అడిగేందుకు ప్రయత్నించకగా స్పందించకపోవడం గమనార్హం.

## రోడ్డుపై హోటల మురుగునీరు.. వెదజలుతున్న దుర్వాసన..!



**ఆత్మకూరు మార్చి 12, ప్రభాతవార్త:** పట్టణంలో ప్రమాదాలకు నిలయంగా మారీ పట్టణ ప్రజల ఆనారోగ్యాలకు గురయ్యే విదంగా కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై హోటల్స్ లో వాడిన మురుగునీరును రోడ్డుపై పారపోయడంతో ఆ దుర్వాసన పట్టణ ప్రజలకు వెదజలుతు ఆనారోగ్యాల పాలవుతున్న పట్టణ ప్రజల ఆరోగ్య స్థితిగతులపై ప్రత్యేక కథనం.. మున్సిపల్ అధికారుల నిబందనలు తుంగలో తొక్కి హోటల్‌లో ప్లేట్లు కడిగిన మురుగునీరు, డ్రైనేజీనీటిని రాత్రి వేళ సమయంలో హోటల్ యాజమాన్యులు రోడ్డుపై విచ్చలవిడిగా పారపోస్తున్నారు. ఈ దుర్వాసనతో పట్టణ ప్రజలకు ఎంతో ఆనారోగ్యాలకు గురి చేస్తున్నట్లు సమాచారం. మున్సిపల్ అధికారులు ఉదయంను పట్టణాన్ని శుభ్రం చేస్తున్న క్రమంలో పారిశుద్ధ్య పనులో భాగంగా
తరోడ్డును చీపురులతో క్లిన్ అండ్ గ్రీన్ చేస్తున్నప్పుడు మున్సిపల్ కార్మికులకు ఈ వాసన వెద్దజల్లడంతో శ్వాస తీసుకునే సమయంలో ఈ డ్రైనేజి మురుగునీరు హోటల్స్‌లో ఉన్న మురుగునీటితో పాటు వ్యర్ధ పదార్థాలతో పాటు కూడిన ఆక్సిజన్‌ను పీల్చుకునే విదంగా మున్సిపల్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. దాదాపు జాతీయ రహదారి వెంటా పదుల సంఖ్యలో హోటల్స్ ఉన్నప్పటికి ఒక హోటల్ యాజమాని కూడా మున్సిపల్ నిబందనలు పాటించడం లేదు. రోడ్డుపై ఎవరులేని సమయంలో మురుగు నీటిని రోడ్డుపై వేయడంతో రోడ్డు ప్రమాదాలలో నోరులేని మూగజీవాలు, మనుషుల మధ్య తిరుగుతున్నప్పటికి కొన్ని సందర్భాలలో రోడ్డుపై ఉన్న దుర్వాసనకు అక్కడే ఉంటున్న మూగజీవాలు వివిద రోడ్డు ప్రమాదాలలో మృతి చెందుతున్నాయి. వీటితో పాటు ద్విచక్ర వాహనాలపై వెళ్లే వాహనదారులు కూడా ద్విచక్ర వాహనం అదుపు తప్పి క్రింద పడి గాయలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మరోవైపు చికెన్ కేంద్రాలలో ఉన్న వ్యర్ధ మురుగునీటికి కూడా రోడ్లపైన వేయడం జరుగుతుంది. వీటిన్నంటికి మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించే విదంగా మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. దుర్వాసనతో వెదజలుతున్న మురుగునీటిని రోడ్లపై పారపోస్తు పట్టణ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న హోటల్స్ యాజమాన్యలపై మున్సిపల్ నిబందనల ప్రకారం చలన రూపంలో రూసుం చెల్లించే విదంగా అధికారులు చొరవ తీసుకోవాలని పలువురు ప్రజలు వాపోతున్నారు.

## మహిళల అభ్యున్నతే సిఎం జగన్ లక్ష్యం..!

**:- ఎమ్మెల్సీ మధుసూదన్, యువనేత జయమనోజ్‌రెడ్డి**



**ఆదోని రూరల్, మార్చి 12, ప్రభాత వార్త :** మహిళల అభ్యున్నతే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్సీ మధుసూదన్, యువనేత జయమనోజ్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం స్థానిక రాజరాజేశ్వరి కళ్యాణ మండపం లోఏపిఎం జనార్ధన్ అధ్యక్షతన మండలంలోని మహిళలకు చేయూత పథకం కింద రూ.12.40కోట్ల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 45ఏళ్ల నిండిన మహిళల నుంచి 60ఏళ్ల నిండిన మహిళలకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. 2014-19వరకు బాబు పాలనకు 2019-24వరకు జగనన్న అందిస్తున్న సుపరిపాలనకు వ్యత్యాసం తెలుసుకుని మళ్లీ జగనన్నకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మహిళల అభ్యున్నతి కోసం సిఎం జగన్ సున్నా వడ్డీ, చేయూత, అమ్మఒడి, జగనన్న ఇంటిస్థలాలు, జగనన్న తోడు మొదలగు పథకాలను ప్రవేశపెట్టి వారికి అండగా నిలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పంపాపతి, ఎంపిపి బడాయి దానమ్మ, శశి రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వెలుగు కార్యాలయ సిబ్బంది, సిసిలు, విఓఏలు తదితరులున్నారు.

## రానున్న ఎన్నికల్లో తెదేపా విజయడంక మోగిస్తుంది..!

**:- ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వీరభద్రగౌడ్**



**ఆలూరు, మార్చి 12, ప్రభాతవార్త :** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అన్నిస్థానాల్లో విజయడంక మోగించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. మంగళవారం ఆలూరు పట్టణంలోని వీరభద్రగౌడ్ వ్యక్తిగత కార్యాలయంలో ఆలూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పెద్దసంఖ్యలో తరలివచ్చిన తెదేపా సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న ఎన్నికల కోసం ప్రతిఒక్క కార్యకర్త సైనికుల్లా సిద్ధం కావాలన్నారు. ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి లేక వెనుకబాటుకు గురైందన్నారు. ఆలూరు నియోజకవర్గం సస్యశ్యామలం కావాలంటే తెదేపా అధికారంలోకి వస్తే వేదావతి నగరడోన ప్రాజెక్టులు పూర్తవుతాయన్నారు. రాష్ట్రంలో సైకో ముఖ్యమంత్రి జగన్ నాలుగేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల ఏపిగా మార్చి అధోగతి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైకాపా పార్టీకి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉనా న్నరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్రగౌడ్ తనయుడు గిరి మల్లేష్‌గౌడ్, మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సాలీసాహెబ్, బిసి సెల్ నాయకులు ఉచ్చీరప్ప యాదవ్, డాక్టర్ నెట్టెప్ప, మల్లికార్జున, వన్నూరు వలి, గోపి తదితరులున్నారు.

## కైప గ్రామంలో ప్రమాదవశాత్తూ జొన్నసొప్ప దగ్ధం

**- తెలుగు మధును పరామర్శించిన యువనేత కాటసాని ఓబుళరెడ్డి**

**- రూ.50వేలు ఆర్థిక సహాయం**





**బనగానపల్లె, మార్చి12, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని కైప గ్రామంలో ప్రమాదవశాత్తూ తెలుగు మధుకు సంబంధించిన జొన్నసొప్ప పూర్తిగా దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువనేత కాటసాని ఓబుళరెడ్డి ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. దాదాపు 250 ట్రాక్టర్ల టిప్పుల జొన్నసొప్ప పూర్తిగా దగ్ధమైనట్లు ఈ ప్రమాదంలో రూ.20లక్షల విలువ చేసే జొన్నసొప్ప కాలిపూర్తిగా దగ్ధమైనట్లు తెలుగు మధు కన్నీంటిపర్యంతమయ్యారు. యువనేత కాటసాని ఓబుళరెడ్డి తెలుగు మధును పరామర్శించి రూ.50వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈయన వెంట కైప మొదుళ్ల ప్రతాప్‌రెడ్డి, సాధుల రమణారెడ్డి, సుబ్బరామిరెడ్డి, వలసల శ్రీనివాసులరెడ్డి, సత్యనారాయణరెడ్డి, ప్రతాప్ యాదవ్, జిల్లా వైసీపీ యువజన విభాగం ఉపాధ్యక్షులు అంబటి రవికుమార్‌రెడ్డి, కోనేటి దుర్గా తదితరులు ఉన్నారు.

# జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..!

**:- రూ.4.9కోట్లతో నిర్మించిన నూతన భవనాలు ప్రారంభం**

**:- రెండోసారి కూడా వైసిపిదే అధికారం**

**:- టిటిడి బోర్డు సభ్యులు సీతారామిరెడ్డి**



**పెద్దకడుబూరు, మార్చి 12, ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి సిఎం జగన్‌తోనే సాధ్యమవుతుందని, రెండోసారి కూడా వైసిపికి అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని టిటిడి బోర్డు సభ్యులు, వైసిపి సీనియర్ నేత, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సోదరుడు వై సీతారామిరెడ్డి అన్నారు. మంగళవారం యువనేత ప్రదీప్‌రెడ్డితో కలిసి మండలంలో రూ.4.9కోట్లతో నిర్మించిన నూతన సచివాలయ, ఆర్‌బికె భవనాలు, ఓవర్‌హెడ్ ట్యాంకులు ప్రారంభించారు. అంతకుముందు మండల కేంద్రమైన పెద్దకడుబూరులో వైసిపి ఆవిర్భావ వేడుకలను వైసిపి మండల నేతలు పురుషోత్తంరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండల పరిధిలోని దొడ్డిమేకల, కంబలదిన్నె, నాగలాపురం, బసలదొడ్డి, చిన్నకడుబూరు, తారాపురం గ్రామాల్లో పర్యటించి సచివాలయ భవనాలు, ఆర్‌బికె కేంద్రాలు, ఓవర్‌హెడ్ ట్యాంకులను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టిన ఐదేళ్ల కాలంలో సంక్షేమానికి పెద్దపీట వేసి అభివృద్ధిని కూడా చేపట్టారన్నారు. గ్రామాల్లో సచివాలయం, వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల వద్దకు తీసుకెళ్లిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఎంతమందితో జతకట్టి వచ్చినా జగన్‌ను ఓడించలేరని రాష్ట్ర ప్రజలంతా వైసిపి వైపే ఉన్నారని చంద్రబాబు చెప్పే మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీవిద్య, జడ్‌పిటిసి సభ్యులు రాజేశ్వరి, తహశీల్దార్ సురేష్‌బాబు, ఈఓఆర్‌డి ప్రభాకర్, ఏఓ వరప్రసాద్, ఏఈలు సాయికుమార్, మల్లయ్య, రవిచంద్రారెడ్డి, రామాంజనేయులు, దొడ్డిమేకల వైసిపి నాయకులు గజేంద్రరెడ్డి, చంద్రశేఖర్ ఆచారి, కంబలదిన్నె వైసిపి నాయకులు నరసప్ప, బోయ అల్లయ్య, రంగముని, గోవిందు, బసలదొడ్డి వైసిపి నాయకులు బుడ్డా శ్రీరాములు, ఉసేనప్ప, హంపయ్య, క్రిష్ణారెడ్డి, సైకిల్ ఈరన్న, చిన్నకడుబూరు నాయకులు జాము మూకయ్య, అంజినేయ, వీరేష్, తారాపురం నాయకులు భీమ్‌సేన్ కౌశిక్, కల్లుకుంట నాయకులు ఇస్మాయిల్, సత్య, అమీర్‌ఖాన్, నాగలాపురం వైసిపి నాయకులు హనుమంతరెడ్డి, కృష్ణారెడ్డి, విశ్వనాథ్, కాంట్రాక్టర్ శ్రీనివాస్‌నాయుడు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప విద్యుత్ కేంద్ర నిర్మాణానికి భూమి పూజ

**- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి**



**బండిఆత్మకూరు, మార్చి 12, ప్రభాతవార్త:** మండలంలోని కడమలకాల్వ గ్రామంలో రూ.3 కోట్లతో 33/కెవి ఉప విద్యుత్ కేంద్రానికి మంగళవారం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి భూమా పూజ చేశారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విద్యుత్ ఉప కేంద్రం ద్వారా మండలంలోని కడమలకాల్వ, వెంగల్‌రెడ్డి పేట, అబ్బిపురం, బి కోదూరు విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. అలాగే ఆ ప్రాంత రైతాంగానికి ఎటువంటి సమస్యలు లేకుండా మూడు లైన్లతో విద్యుత్ వ్యవసాయ మోటార్లకు సరఫరా అవుతుందన్నారు. విద్యుత్ ఉప కేంద్రానికి గ్రామానికి చెందిన మహాబూబ్ బాష 54 సెంట్ల భూమిని ఉచితంగా ఇచ్చారని తెలిపారు. స్థల దాతలను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి, ఏపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, వైస్ ఎంపీపీ రాగాల రమణ, రాగాల బాబులు కరెంటు ఎఈ ప్రసాద్‌రెడ్డి ఈఈ రమణారెడ్డి, డిఈ సతీష్‌కుమార్‌రెడ్డి, సహకార సంఘం చైర్మన్ బూర శివలింగం, పల్లె సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నదేవులాపురం గ్రామంలో గోదామును ప్రారంభించారు. ఈయన వెంట సిఈఓ గోపాల్, మేనేజరు భూమా నారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో 1,625 మంది విద్యార్థులు గైర్హాజరు

**నంద్యాల విద్య, మార్చి 12, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగినట్లు ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల ఇంటర్మీడియట్ అధికారులు తెలిపారు. కర్నూలు ఆర్‌ఐఓ ఎస్ ఎస్ వి గురువయ్యశెట్టి, నంద్యాల డివిఈఓ సునీతలు తెలిపిన వివరాల మేరకు పరీక్షకు 1,625 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. కర్నూలు జిల్లాలో రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులు 24,916 విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 23,974 మంది విద్యార్థులు హాజరయ్యారు. 942 మంది గైర్హాజరయ్యారు. నంద్యాల జిల్లాలో 13, 888 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా, 13,205 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 683 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షల్లో చూచిరాత కాపీల కేసులు నమోదుకాలేదని తెలిపారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులు అకస్మిక తనిఖీలు చేశారు.

## నంద్యాల రైల్వేస్టేషన్‌కు మహార్ధశ-ఎంపీ, ఎమ్మెల్సీ

**నంద్యాల విద్య, మార్చి 12, ప్రభాతవార్త:** నంద్యాల రైల్వేస్టేషన్‌కు నూతన అధునాతన వసతులతో ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసినట్లు అందుకు ప్రధాన మంత్రి రాష్ట్రంలోని రూ.85 వేల కోట్లు విలువచేసే రైల్వేప్రాజెక్టులను జాతికి అంకితం చేశారని ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రైల్వే అధికారి ఎఎన్‌వి ప్రసాద్‌లు తెలిపారు. బిజెపి నాయకులు మురళీధర్, జుబేర్ బాష, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు నుంచి ద్రోనాచలం వరుకు డబ్లింగ్ పనులు ఏర్పాటు చేస్తున్నారని వన్‌స్టేషన్ వన్ ప్రాజెక్టు యూనిట్ల ద్వారా భారత ప్రభుత్వం నూతనంగా రైల్వేలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికుల కోసం వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును కూడ ఏర్పాటు చేశారని తెలిపారు. ఈరైల్వేల ద్వారా ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. గుంటూరు డివిజన్‌లోని 21 స్థానాల్లో నూతనంగా మిల్లెట్ అధారిత ఆహార ఉత్పత్తుల కోసం రేపల్లె, నంద్యాల, గిద్దలూరు, కంభం, నరసరావుపేట వంటి వాటి రైల్వేస్టేషన్‌లను ప్రధాన మంత్రి నరేంద్రమోడీ జాతికి అంకితం చేశారు. నంద్యాల రైల్వేస్టేషన్‌లో నూతనంగా అధునీకరించేందుకు ప్రయాణికుల సౌకర్యార్థం ఎక్సలేటర్లు అమర్చినట్లు తెలిపారు. జంగాపురం కృష్ణాపురం నుండి గిద్దలూరు 25 కిలోమీటర్ల వరకు 225 కోట్లు ఖర్చుచేసి హైలెవల్ ప్యాసింజర్ ప్లాట్‌ఫారంలను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైల్వేసిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ; ఎమ్మెల్యే

**- పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే**



**గడివేముల, మార్చి12, ప్రభాతవార్త;** మండలంలోని గని గ్రామంలో మంగళారంనాడు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభం చేశారు. దాదాపు రూ.22 కోట్లతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. వాటిని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం వైసీపీ ప్రభుత్వ హయాంలోనే సాధ్య పడిందన్నారు. ప్రజలు మెచ్చిన పార్టీ వైసీపీ అని, వచ్చే ఎన్నికల్లో మరోసారి ప్రజల మద్దతుతో అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, మండల కన్వీనర్ శివరామిరెడ్డి, గని సర్పంచ్ తులసమ్మ, గని ఉప సర్పంచ్ ఆనంద్‌రెడ్డి, అనిల్‌కుమార్ రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో 45 రోజులు అందరం కలసి కష్టపడదాం

**-జగన్ మేనిఫెస్టోలో ఖురాన్, బైబిల్, భగవద్గీత**

**-ఎన్నికల్లో విజయధంకా మోగిద్దాం**

**-మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్సీ**



**నంద్యాల క్రైం, మార్చి 12, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో ఘనంగా వైఎస్సార్‌సిపీ 14వ అవిర్భావ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రసాద్, ప్రముఖులు నివాళ్లు అర్పించారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి మరణం తరువాత వారి తనయుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వేసిన బాటలో మనమంతా ఐక్యమత్యంగా కలిసి పయనించి 14వ వైఎస్సార్ అవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మాజీ మంత్రి శిల్పా పేర్కొన్నారు. నాడు పావురాల గుట్టలో దివంగత నేత డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి దురదృష్టకర పరిస్థితుల్లో మృతిచెందడం అందరిని కలిసివేసిందన్నారు. తండ్రి మరణానంతరం తనయుడు కుంగిపోకుండా తండ్రి గౌరవాన్ని నిలబెట్టెందుకు ఒంటరిగా ప్రస్థానాన్ని పోరాటాన్ని ప్రారంభించారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి వేస్తున్న బాటలో మనమంతా అడుగులు వేస్తు రానున్న ఎన్నికల్లో విజయం సాధించడానికి కృషిచేయాలన్నారు. అందరి అభిమానం, కృషి ప్రేమ, అప్యాయత, పట్టుదల జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డికి, ఎంపీ పోచాకు ఎంతో అవసరం వుందన్నారు. ఎన్నికలు కేవలం 45 రోజులు మాత్రమే సమయం ఉందని ఏవరు అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా ఏమార పాటుతో ఉండరాదని హెచ్చరించారు. ప్రతి ఎన్నికల్లో అందరు కష్టపడాలని ప్రతిపక్షాలకు ఏఒక్క అవకాశం ఇవ్వకుండా కృషిచేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో 151 సీట్లు గెలిచి ప్రభంజనాన్ని సృష్టించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో 175 సీట్లకు గాను 175 సీట్లు లక్ష్యంగా సాధించానికి ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని కోరారు. అందకు ప్రతిఒక్కరు మనసా, వాచ, కర్మన వైసీపీ పార్టీ బలోపేతానికి అన్నివిధాల అందరు కలిసి కట్టుగా నిలబడాలన్నారు. ఎన్నికల్లో ప్రతివారు తామే పోటీచేస్తున్నట్లు తలంచి పోరాడాలని పిలుపునిచ్చారు. అందరం కష్ట పడదాం...కలిసి పోరాడదాం..విజయం సాధిద్దాం. అరునూరైనా నంద్యాల్లో వైసీపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోను పవిత్ర ఖురాన్‌గా, బైబిల్‌గా, భగవద్గీతగా భావించి ప్రజలకిచ్చిన ప్రతిహామిని వాగ్దానాలకు తు.చా తప్పకుండా నేరవేర్చారన్నారు. ఎన్నికల్లో శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీ పోచాను ప్రజలు ఆశీర్వాదించాలని కోరారు. ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి, ఎమ్మెల్సీ మాట్లాడుతూ వైసీపీ 14వ అవిర్భావ వార్షికోత్సవ శుభకాంక్షలు ప్రజలకు తెలియజేశారు. వైయస్ఆర్ మరణించిన తరువాత పావురాల గుట్టలో మొట్టమొదటి బహిరంగ సభను మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి అధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డిని అనేక ఇబ్బందులు పెట్టి జైల్లో పెట్టించారన్నారు. అయినా ముక్కోవోని ధైర్యంతో 2019 ఎన్నికల్లో 151 సీట్లు గెలిచి ఒక విప్లవాన్ని తీసుకువచ్చారన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర దృశ్యకలల డైరెక్టరు సునీతన అమృతరాజ్, బెస్తసంఘం డైరెక్టరు చంద్రశేఖర్, సిఎంఎస్ డైరెక్టరు కలాం బాష, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంపావలి, మార్కెడ్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున, టి వి రమణ, కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సీ షెడ్యూల్ విడుదల

**-కోర్టు అదేశాల మేరకు మార్పులు చేర్పులు**



**నంద్యాల విద్య, మార్చి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే టెట్ పరీక్షలు పూర్తి అయ్యాయి. అయితే కొంత మంది హైకోర్టును ఆశ్రయించడంతో టెట్‌కు డిఎస్సీ పరీక్షలకు నెలరోజులు గ్యాప్ ఉండాలని ఇచ్చిన కోర్టు ఉత్తర్వుల మేరకు తాజాగా డిఎస్సీ షెడ్యూల్ పరీక్షలను విద్యాశాఖ కమిషనరు సురేష్‌కుమార్ మార్పుచేస్తు విడుదల చేశారు. ఈమేరకు ఈనెల 30 నుంచి షెడ్యూల్‌ను ప్రకటించారు. బిఈడి చేసిన చేసిన సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు అనర్హులని కేవలం డిఎడ్ చేసిన వారు మాత్రమే ఎస్జీటి పోస్టులకు అర్హులని పేర్కొన్నారు. ఎస్జీటి ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 30 నుంచి ఏప్రిల్ 7 వరకు పరీక్షలు ఉంటాయి. స్కూల్ అసిస్టెంట్ బయాలజిక్ సైన్స్ తెలుగు మీడియం అభ్యర్థులకు 14వ ఏతదిన ఉదయం పిజిటి అభ్యర్థులకు ఇంగ్లీషు, సంస్కృతం, ఎకనామిక్స్, కామర్స్, జ్వాలాజి, సివిక్స్ అభ్యర్థులకు, సాయంత్రం ఫిజికల్ డైరెక్టరు అభ్యర్థులకు, 16న స్కూల్ అసిస్టెంట్ లెక్కలు అభ్యర్థులకు, సాయంత్రం ఫిజిక్స్‌తోపాటు కన్నడ అభ్యర్థులకు 22వన స్కూల్ అసిస్టెంట్ హిందీ అభ్యర్థులకు పిజిటి ఇంగ్లీషు మీడియం అభ్యర్థులకు 23న సోషల్ అభ్యర్థులకు, 24 ఇంగ్లీష్ అభ్యర్థులకు 25న తెలుగు స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు 26న టిజిటి తెలుగు అభ్యర్థులకు 29 టిజిటి సోషల్ అభ్యర్థులకు 30 టీజీటి తెలుగు, బాటనీ అభ్యర్థులకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈనెల 25 నుంచి హాల్ టిక్కెట్‌లను డౌన్ లోడ్‌చేసుకోవాలని కమిషనరు ప్రత్యేక ఉత్తర్వులను జారీచేశారు.

## బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ బాబుతోనే ప్రజల భవిష్యత్‌కు భరోసా....

**- పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**



**గడివేముల, మార్చి12, ప్రభాతవార్త;** రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేందుకు చంద్రబాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం దోహదం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి గౌరు చరితారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని కరిమద్దెల గ్రామంలో ఆమె పర్యటించారు. బాబు ష్యూరిటీ సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్బంగా ఆమె ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడు ప్రజలకు ఇవ్వనున్న భరోసా కార్యక్రమాల గూర్చి వివరించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీక ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, వడ్డు లక్ష్మిదేవి, ఈశ్వర్‌రెడ్డి, పాణ్యం నియోజకవర్గ ఐటీడీపీ వైస్ ప్రెసిడెంట్ బివియన్ రాజు, ఉండుట్ల గణేష్‌రెడ్డి, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భూమా నాగిరెడ్డి వర్ధంతి



**ఆళ్లగడ్డ, మార్చి 12, ప్రభాతవార్త:** మాజీ ఎంపీ భూమా నాగిరెడ్డి 7వ వర్ధంతి సందర్బంగా మంగళవారం స్థానిక శోభా ఘాట్ వద్ద మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ ఆమె భర్త బార్గవ్‌రాం, యువ నాయకులు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డిలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్బంగా భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజల హృదయాల్లో భూమా నాగిరెడ్డి శాశ్వత స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. అనంతరం చాగలమర్రి మండలం పెద్ద వంగలి, మల్లివేముల, కొలిమిపేట, డి కొత్తపల్లి గ్రామాల నుండి ఆళ్లగడ్డ మండలం బత్తలూరు, రుద్రవరం మండలం టి లింగందిన్నె గ్రామాల నుండి భూమా కిశోర్‌రెడ్డి అనుచరులు 150 కుటుంబాలు టిడిపిలో చేరారు. భూమా కిశోర్‌రెడ్డి వైసీపీలో చేరడం వల్ల ఆయన వెంట ఉన్న నాయకులు అసంతృప్తి చెందిన పుల్లయ్య, ఓబయ్య, హరిచంద్రారెడ్డి, వి నరసింహారెడ్డి, వి విక్రమసింహారెడ్డి, రమణారెడ్డి, నాగేశ్వర్‌రావు, లక్ష్మయ్య వారి అనుచర వర్గం కిశోర్‌రెడ్డి పార్టీని వీడి భూమా అఖిలప్రియ అధ్వర్యంలో టిడిపిలో చేరారు. వారికి భూమా అఖిల ప్రియ పార్టీ కండువా వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో యువ నాయకులు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి, మద్దూరు భార్గవ్‌రాం, కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, భూమా అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శాంతిభద్రతలు కాపాడడం మీ వంతు -జిల్లా ఎస్పీ



**నంద్యాల క్రైం, మార్చి 12, ప్రభాతవార్త:** రాబోవు ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మీ వంతు సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఎస్పీని బిఎస్ఎఫ్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురం జిల్లా ఎస్పీ బిఎస్ఎఫ్ అధికారులతో జిల్లా భౌగోళిక పరిస్థితులు, జిల్లాలోని సమస్యాత్మక పోలీస్‌స్టేషన్ల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎఆర్ చంద్రబాబు, బిఎస్ఎఫ్ ఎస్పీ శ్యాం, అడిషనల్ ఎస్పీ నీరజాలు పాల్గొన్నారు.